క్లుప్తంగా

రేపు తిమ్మాపురంలో పింఛన్ల పంపిణీ

అడ్డతీగల: మండలంలోని తిమ్మాపురంలో ఆదివారం ఉదయం 10గంటలకు పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అడ్డతీగల సొసైటీ చైర్‌పర్సన్ తోట రాజేశ్వరరావు తెలిపారు. తిమ్మాపురంలోని పాత పశువైద్యశాల ఆవరణలో జరగనున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ నగదు అందజేస్తారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హెల్త్ కార్డుల పంపిణీ


కార్డుల పంపిణీని పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి: ప్రభుత్వం పంపిణీ చేసిన ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీకార్డులను అర్హులందరికీ పంపిణీ చేయాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన ఈ కార్డులకు సంబంధించి శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. వాటిని క్లస్టరు వారీగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్డుల పంపిణీ చేసే టపుపడే గ్రామ వలంటీర్లు, సచివాలయ పోలీసులు దిశ యాప్‌ను నమోదు చేయాలని ఈకేవైసీ వంటివి చేయాలని సూచించారు. ఈవోపీఆర్డీ పాపారావు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు


టీకా వేస్తున్న వైద్యుడు రాజేష్‌కుమార్

కొయ్యూరు: మండలంలోని రేవళ్ల కంతారంలో శుక్రవారం నాబార్డ్‌- రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. వెటర్నరీ డాక్టర్ రాజేష్‌కుమార్ శిబిరంలో పశువులకు వైద్య సేవలందించారు. అనంతరం పాడిరైతులకు మందులు ఉచితంగా అందజేశారు. పశువులతో పాటు మేకలు, కోళ్లు, గొర్రెలకు కూడా చికిత్స చేశారు. రాంకీ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు


పెదఉరుము గ్రామంలోని సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రమేష్

జి.మాడుగుల: మండలంలోని పెదఉరుము గ్రామంలో సీఐ రమేష్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి సాగు, రవాణా, సారా తయారీ, అమ్మకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్తులు తమ సమస్యలను తెలియజేస్తే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.

తప్పుడు ప్రచారాలు తగవు

ఎటపాక: ప్రజల్లో ఆదరణ కోల్పోయిన టీడీపీ నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తానికొండ వాసు, యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి గోసు ప్రశాంత్ శుక్రవారం చెప్పారు. మండలంలో వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి ఎవరూ చేరలేదని స్పష్టం చేశారు. జగనన్న ప్రభుత్వంపై ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక టీడీపీ నేతలు ఇటువంటి ప్రచారాలు చేస్తున్నారని దీన్ని ప్రజలు గమనిస్తున్నారని, త్వరలో గుణపాఠం చెబుతారన్నారు.

కనకమహాలక్ష్మికి పుష్పార్చన

యలమంచిలి రూరల్: ధర్మవరం కనక మహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి మూల విరాట్‌కు లక్ష పుష్పార్చన చేశారు. మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. ఆలయ అర్చకులు కోటి పంతులు ఆధ్వర్యంలో అష్టోత్తర, సహస్ర నామార్చనలు, చేసి అమ్మవారికి హారతులిచ్చారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం

గంగవరం: మండలంలోని కొత్తాడ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో పిడతమామిడి పీహెచ్‌సీ వైద్యాధికారి సాయిరతన్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 262 మందికి వైద్య సేవలు అందించినట్టు ఆయన చెప్పారు. ఎంపీటీసీ సభ్యురాలు పద్మావతి, సర్పంచ్‌లు శివ, కామరాజు మందులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. వైద్య నిపుణులు డాక్టర్లు దుర్గాప్రసాద్, ఆదిలక్ష్మి, నిహిత, భావన తదితరులు వైద్య సేవలు అందించారు. సచివాలయ కార్యదర్శి అజయ్, సచివాలయ సిబ్బంది, పిడతమామిడి పిహెచ్‌సీ వైద్య సిబ్బంది, 104 సిబ్బంది , ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలోని అంజలి శనివారం పంచాయతీలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ పెట్ల రాజుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా


రాజవొమ్మంగిలో జగనన్న సురక్ష వైద్యశిబిరంలో బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు

ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక పథకాలు అమలుచేస్తున్నారన్నారు. పంచాయతీ కార్యదర్శి శివ, తదితరులు పాల్గొన్నారు.


చింతపల్లిలో ఆరోగ్య సురక్ష శిబిరంలో రోగులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు


సున్నవారిగుడెంలో వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

వీఆర్ పురం: మండలంలోని జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చినమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు అన్నారు. సున్నంవారిగూడెం ఆశ్రమ పాఠశాల ఆవరణలో శుక్రవారం జగనన్న సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో జనరల్ సర్జన్ కె.మహేష్‌బాబు హాజరైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 148 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేసినట్లు వైద్యాధికారి అనీల్ కుమార్ తెలిపారు.వైద్యాధికారి ధనలక్ష్మి, ఈవో పీఆర్‌డీ పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


కొత్తాడలోనిలో మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శివ, ఎంపీటీసీ పద్మావతి తదితరులు

రాజవొమ్మంగి: జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు శ్రీరామరక్ష అని రాజవొమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీపీ పాఠశాల ఆవరణలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ప్రారంభించారు. ప్రజలకు సైతం కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమానికి ఫ్యామిలి ప్లానింగ్ (వైద్య ఆరోగ్య శాఖ) జేడీ డాక్టర్ జీ.జనార్ధన్ హాజరయ్యి కార్యక్రమాలను పర్యవేక్షించారు. శిబిరంలో మొత్తం 205 మంది రోగులకు సేవలందించినట్టు ఎంపీడీవో విజయ రంగారావు తెలిపారు. వైస్ ఎంపీపీ చప్పా చంద్రరాణి, ఎంపీడీవో విజయ రంగారావు, నాయకులు వెంకటేష్‌రాజు, వీరబాబు, రవి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్, వలంటీర్లు, ఆశ ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పర్యటన

వై.రామవరం: మండలంలో పలు ప్రాంతాల్లో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు శనివారం పర్యటిస్తారని ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా దేవరమడుగులులో ఉదయం 10గంటలకు గ్రామ సచివాలయం, ఆర్‌బీకే భవనాలు ప్రారంభోత్సవం, చవిటిదిబ్బలులో 11గంటలకు గ్రామ సచివాలయం, పి.యర్రగొండలో మధ్యాహ్నం గం.12గంటలకు గ్రామ సచివాలయం, ఆర్‌బీకేలు, వై.రామవరంలో ఒంటి గంటకు గ్రామ సచివాలయం, పనసలపాలెంలో 2.30గంటలకు గ్రామ సచివాలయాల నూతన భవనాల ప్రారంభోత్సవాల కార్యక్రమాల్లో పాల్గొంటారని వారు తెలిపారు. అనంతరం పనసలపాలెంలో కొత్త పింఛన్లు, డీటీకే పట్టాలు, ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని వారు పేర్కొన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గ్రామసభ వాయిదా

కూనవరం: పోలవరం నిర్వాసితుల గృహాలకు సంబంధించిన గ్రామసభ శుక్రవారం వాయిదా పడింది. నిర్వాసితుల నుంచి వివిధ ధ్రువపత్రాలు స్వీకరించిన అధికారులు తమ గృహాలు, కట్టడాలకు వెల అంచనా లేకుండా ఫామ్-సీ తో పాటు నష్టపరిహారం చెల్లింపు, చెక్కు అందచేత, భూమి అప్పగింత రసీదు పత్రాలను పూరించకుండానే ఖాళీ పత్రాలపై సంతకాలు చేయించుకోవడంపై నిర్వాసితులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కొందరు నిర్వాసితులు కలెక్టర్ సుమిత్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ క్రమంలో గ్రామసభ వాయిపడింది.

సావిత్రిబాయి పూలే సేవలు శ్లాఘనీయం

గంగవరం: స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో యూటీఎఫ్ మండల అధ్యక్షురాలు ఎల్.రుక్మిణిదేవి ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుక్మిణిదేవి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారని, ఆమె సేవలు శ్లాఘనీయమన్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం ఝాన్సీ హేన్సన్, ఉపాధ్యాయులు ఉమాదేవి, యూటీఎఫ్ నాయకులు బుజ్జి దొర, సత్యకిరణ్,


సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు తదితరులు

వెంకటరెడ్డి, విజయకుమారి, లలిత, కృష్ణకుమారి, రూపవతి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా వేంపాటి

కొయ్యూరు: పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా పాత బాలరం ఉపాధ్యాయుడు వేంపాటి తలపులు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి మురళీ, పరిశీలకులు మురళీకృష్ణ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పంతులు, సహాయ అధ్యక్షుడిగా నారాయణ, ఉపాధ్యక్షుడిగా సతీష్, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎస్.సుభద్రమ్మ, కార్యదర్శులుగా సతీష్, వరహాలబాబు, వాసంతి, జిల్లా కౌన్సెలర్లుగా కన్నారావు, కృష్ణపడాల్, వెంకటరమణ, సురేశ్ తదితరులు ఎన్నికయ్యారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

హుకుంపేట: మండలంలోని రంగశీల పంచాయతీ కేంద్రంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గ్రామస్తులకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించామన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్


సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నేతలు

కొండలరావు, ఈవోపీఆర్డీ అశోక్, సర్పంచ్ తాంగుల ముత్యాలమ్మ, నాయకులు సింహాలం, మోహన్‌దాస్, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి సీఎం చేయడమే లక్ష్యం


అరకు పార్లమెంట్ సమన్వయకర్తగా నియమితులైన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని అభినందిస్తున్న ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు


జి.మాడుగులలో మాట్లాడుతున్న పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరాజు

పాడేరు : వైఎస్సార్‌సీపీ అరకు పార్లమెంట్ సమన్వయకర్తగా నియమితులైన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మిను రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు శుక్రవారం చింతలవీధిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన తన స్వగ్రామైన డి.గొందూరు పంచాయతీ సూకురుపుట్టులో తన అనుచరుల, పలువురు పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు లక్ష్యంగా పని చేయాలన్నారు. జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధిష్టానం నిర్ణయానికి ప్రతి ఒకరు కట్టుబడాలన్నారు. పార్టీను నమ్ముకొని పని చేస్తే ప్రభుత్వంలో, పార్టీలో ఎప్పటికైన సముచిత స్థానం ఉంటుందన్నారు.

జి.మాడుగుల: రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా అధికార పీఠంపై కూర్చోపెట్టడానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని వైఎస్సార్‌సీపీ పాడేరు నియోజకవర్గం సమన్వయకర్త, ఎస్టీ కమిషన్ సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు పిలుపునిచ్చారు. మండలంలో పలు గ్రామాల్లో ఆయన శుక్రవారం పర్యటించారు. ఇందులో భాగంగా జి.మాడుగుల పంచాయతీ ఉరుము గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సమష్టిగా పనిచేయాలని, మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోనికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లో సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేశారని, ప్రజా సంక్షేమం కోసం నవరత్నాలు పథకాలు ప్రవేశపెట్టి నేరుగా లబ్ధిదారుని ఖాతాలో జమచేశారన్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందిస్తున్న జగన్‌మోహన్ రెడ్డిని చూసి ఓర్వలేక టీడీపీ తదితర ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని, ఇటువంటి దుష్ప్రచారాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విశ్వేశ్వరరాజును ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్య కొండంనాయుడు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎస్.రామకృష్ణ, సర్పంచ్ కిముడు రాంబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రామకృష్ణ, అంద్రయ్య, నాయకులు చిట్టిబాబు, శేఖర్, బాలన్న, పండన్న తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల వినియోగంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న అధికారులు

రాజవొమ్మంగి: ఓటు హక్కు ఆవశ్యకత, ఈవీఎం , వీవీ ప్యాడ్‌ల వినియోగంపై తహసీల్దార్ వై.వి. సుబ్రహ్మణ్యాచారి నేతత్వంలో సిబ్బంది శుక్రవారం పలు పోలింగ్ బూత్‌లతో ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం మరో వారం రోజుల పాటు మండలంలోని 52 పోలింగ్ బూత్‌ల పరిధిలో నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. డీటీ సత్యనారాయణ, వీఆర్వోలున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పాస్టర్లు

అరకులోయటౌన్: అరకులోయలోని క్రీస్తు ప్రార్థన మందిరంలో శుక్రవాకరం 2024 క్యాలెండర్‌ను పాస్టర్లు ఆవిష్కరించారు, యూనైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు రెవరెండ్ బీఈ సంజీవ్‌కుమార్, రెవరెండ్ ప్రభుదాస్, రెవరెండ్ జాన్ ప్రకాష్, రెవరెండ్ బాబూరావు, రెవరెండ్ శామ్యూల్, షడ్రక్, ఏలీయా రాజు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఆరాధన టీవీ ప్రతినిధి జాన్‌పాల్ పంపించిన 200 క్యాలెండర్‌ను భక్తులకు అందజేస్తామన్నారు.

క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

గంగవరం: స్థానిక గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను యూటీఎఫ్ జిల్లా కోశాధికారి కె.కృష్ణ, హెచ్‌ఎం ఝాన్సీ హేన్సన్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. హెచ్‌ఎం ఝాన్సీ హేన్సన్ భర్త టి.జి.వాషింగ్టన్ జ్ఞాపకార్థం రూ.5వేల విలువగల 60 పుస్తకాలను బహూకరించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు సులభ రీతిలో అర్థమయ్యేలా యూటీఎఫ్ స్టడీమెటీరియల్‌ను రూపొందించిందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుజ్జిదొర, రుక్మిణి దేవి, సత్యకిరణ్ రెడ్డి, చిన్న వెంకటరెడ్డి , విజయ కుమారి, కృష్ణకుమారి, ఉమాదేవి, రూపవతి పాల్గొన్నారు.


పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

చికిత్స పొందుతున్న విద్యార్థికి పరామర్శ

అనంతగిరి: అరకు ఏరియా ఆస్పత్రిలో జ్వరంతో వైద్యసేవలు పొందుతున్న విద్యార్థి కిల్లో రాజును పాడేరు డీడీ ఐ.కొండలరావు, అనంతగిరి ఏటీడబ్ల్యూవో కూడ వెంకటరమణ శుక్రవారం పరామర్శించారు. మండలంలోని పైనంపాడు పంచాయతీ దిగువసోనభ గ్రామానికి చెందిన విద్యార్థి కిల్లో రాజు శివలింగపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. గతనెల 26న విద్యార్థి రాజును పాఠశాల నుంచి తల్లిదండ్రులతో స్వగ్రామానికి వెళ్లాడు. గురువారం రాజుకు జ్వరం రావడంతో తల్లిదండ్రులు వెనువెంటనే అరకు ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యసేవలు పొందుతున్న విద్యార్థి విషయమై ఐటీడీఏ పీవో అభిషేక్ దృష్టికి వెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు డీడీ ఐ.కొండలరావు, ఏటీడబ్ల్యూవో వెంకటరమణను విద్యార్థిని పరామర్శించారు. విద్యార్థి తల్లిదండ్రులతో ఐటీడీఏ పీవో ఫోన్ ద్వారా మాట్లాడి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.


అరకు ఏరియా ఆస్పత్రిలో విద్యార్థి రాజును పరామర్శించిన డీడీ కొండలరావు

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి


ధ్రువపత్రం పంపిణీ చేస్తున్న చైతన్య స్రవంతి డైరెక్టర్ మాలిని, స్కిల్ డవలప్‌మెంట్ ప్రతినిధులు


శిక్షణ పొందిన గిరిజన యువతులు

సాక్షి,పాడేరు: గిరిజన యువతులంతా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చైతన్య స్రవంతి డైరెక్టర్ మాలిని కోరారు. స్కిల్ డవలప్‌మెంట్ సంస్థ మినుములూరులోని చైతన్య స్రవంతి సంస్థ కేంద్రంలో గిరిజన యువతులకు నిర్వహించిన గార్మెంట్స్ మేకింగ్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా శిక్షణ పొందిన 27 మంది గిరిజన యువతులకు గార్మెంట్స్ మేకింగ్ శిక్షణ ధ్రువపత్రాలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాలిని మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది పలు విడతలుగా గిరిజన యువతులు,మహిళలకు స్వయం ఉపాధి అవకాశాల్లో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుండడం సంతోషంగా ఉందన్నారు.గిరిజన మహిళల స్వయం ఉపాధి లక్ష్యంగా స్కిల్ డవలప్‌మెంట్ సంస్థ ఎంతో సహకరిస్తుందన్నారు. స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. ఎంఎస్ ఎంఈ ఏడీ శ్రీనివాస్ అప్పికొండ, ప్రతినిధులు రాకేష్, కాంతమ్మ, కాసులమ్మ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై వినతి

ముంచంగిపుట్టు: మధ్యాహ్న భోజన పథకం కార్మికులు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేశారు. బకాయి వేతనాలు, వేతనం పెంచాలని నినాదాలు చేశారు.మండల విద్యాశాఖాధికారి కృష్ణమూర్తిను కలిసి వినతి పత్రం అందజేశారు. సమస్యలు పరిష్కారించాలని కోరారు.

ముంచంగిపుట్టు: బకాయి ఉపాధి వేతనాలను వెంటనే చెల్లించాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో వేతనదారులు శుక్రవారం మండల కేంద్రంలో ఆందోళన చేశారు. ఎంపీడీవో కిరణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.

మెనూ సక్రమంగా అమలు చేయాలి

ఎటపాక: వసతి గృహాలు, పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న మెనూ సక్రమంగా అమలు చేయాలని ఎంపీపీ కాక కామేశ్వరి అన్నారు. ఎటపాకలోని గిరిజన సంక్షేమశాఖ ప్రాథమికోన్నత ఆశ్రమ పాఠశాలను జెడ్పీటీసీ సభ్యురాలు ఉబ్బా సుస్మితతో కలిసి శుక్రవారం సందర్శించారు. విద్యార్థులకు అందించనున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుచి చూశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వం పేద విద్యార్థుల చదువులకు కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. మంచి పౌష్టికాహారం అందించడమే కాకుండా విద్యార్థులకు మెరుగైన బోధన చేసేందుకు చర్యలు చేపట్టారన్నారు. భోజనం తయారీలో నాణ్యత, రుచి, పరిశుభ్రత పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి గగారియస్ విద్యార్థులకు అందిస్తున్న మోటివేషన్ తరగతులను తిలకించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తానికొండ వాసు, నాయకులు వెంకట్, గుండాల ఉపసర్పంచ్ శశికుమార్, సచివాలయ కన్వీనర్లు రాము, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.


హాస్టల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

గ్రామాల్లో కొత్త పింఛన్ల పంపిణీ


సాదేకులో కొత్త పింఛన్లను అందజేస్తున్న సర్పంచ్ రాంబాబు

జి.మాడుగుల: మండలంలో ప్రభుత్వం పెంచిన పెన్షన్ల సొమ్మును శుక్రవారం పలు గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు లబ్ధిదారులకు అందజేశారు. జి.మాడుగుల-2గ్రామ సచివాలయం పరిధిలో వృద్ధులకు, వితంతువు, వికలాంగులకు ప్రభుత్వం కొత్తగా మంజూ సొమ్ము రూ.3వేలు నగదును అందజేశారు. పాలమామిడి పంచాయతీలో సర్పంచ్ రామకృష్ణ, సొలభం పంచాయతీలో సర్పంచ్ ఐసరం హనుమంతరావు, గెమ్మెలి పంచాయతీలో సీదరి కొండబాబు, కె.కోడాపల్లి పంచాయతీలో సర్పంచ్ చిలకమ్మ తదితరులు లబ్ధిదారులకు పెంచిన పెన్షన్ల సొమ్మును అందజేశారు. లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి


అవగాహన కల్పిస్తున్న ఏపీఎం ఆదినారాయణ

రాజవొమ్మంగి: స్థానిక స్త్రీ శక్తి భవనంలో వెలుగు వీవోఏలకు లక్‌పతి దీదీ కార్యక్రమంపై శుక్రవారం ఏపీఎం ఆదినారాయణ తదితరులు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న కుటుంబాల సర్వే పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రతి పేద మహిళ ఆర్థికాభివృద్ధే ప్రభుత్వాల లక్ష్యమన్నారు. మహిళల అభ్యున్నతికి కృషి చేస్తోన్నట్టు చెప్పారు. వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.